# కాంగ్రెస్, బీజేపీలను నమ్మవద్దు

- ప్రజలకు అండగా ఉండేది బీఆర్ఎస్ మాత్రమే
- నిజామాబాద్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్
- రాయికల్ మండలంతో పాటు జగిత్యాల పట్టణంలో ప్రచారం



రాయికల్: మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, పక్కన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, తదితరులు

రాయికల్, మే 9: కాంగ్రెస్, బీజేపీవి దొంగ హామీలేనని ఆ పార్టీలను నమ్మి ప్రజలు మరోసారి మోసపోవద్దని నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. రాయికల్ మండలం మైతాపూర్, ఇటిక్యాల, రాయికల్ గ్రామాల్లో గురువారం సాయంత్రం ఆయన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ రమణ, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డితో కలిసి ప్రచారం చేశారు. ఈసందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ దొంగ హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రజల పక్షాన కొట్లాడే పార్టీ బీఆర్ఎస్ ఒక్కటేనన్నారు. కేసీఆర్ హయాంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్, రైతు బీమా, రైతు బంధు వంటి పథకాలను అమలు చేశామన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి అర్వింద్ పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పి రైతులను మోసం చేశాడన్నారు. తనను గెలిపిస్తే గల్ఫ్ పాలసీతో పాటు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి ఆయన కుటుంబ సభ్యులకే అన్ని పదవులు కావాలని, మిగతా నాయకులకు వద్దా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్‌ను నమ్మి ప్రజలు మరోసారి మోసపోవద్దని, పార్లమెంట్ ఎన్నికల్లో బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీకి ప్రజలు గుణపాఠం చెప్పాలన్నారు. ఎమ్మెల్సీ రమణ మాట్లాడుతూ, కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఇచ్చే దొంగ హామీలను ప్రజలు నమ్మి మోసపోవద్దన్నారు. ఎంపీ అర్వింద్ గ్రామాల్లో అభివృద్ధికి ఒక్కపైసా తేలేదన్నారు. బాజిరెడ్డిని ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హన్మాండ్లు, వైస్ చైర్‌పర్సన్ రమాదేవి, ఎంపీపీ సంధ్యారాణి, జడ్పీటీసీ జాదవ్ అశ్విని, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, తిరుపతి గౌడ్, వైస్ ఎంపీపీ మహేశ్వరరావు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

*జగిత్యాల పట్టణంలో..*

జగిత్యాల, మే 9: జిల్లా కేంద్రంలోని గంజ్ చౌరస్తా వద్ద నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గురువారం రాత్రి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతతో కలిసి కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకుల మాటలను ప్రజలు నమ్మవద్దన్నారు. కారు గుర్తుకే ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మంత్రి రాజేశం గౌడ్, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు గట్టు సతీశ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, నాయకులు అమీన్ బాయ్, తాజ్, రియాజ్ ఖాన్, మున్నా, రిజ్వాన్, మొయిన్, హైమద్, తదితరులు పాల్గొన్నారు.

## అసంక్రమిత వ్యాధులపై అవగాహన

ఇబ్రహీంపట్నం, మే 9: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సమియొద్దీన్ గురువారం ఏఎన్ఎం, సూపర్‌వైజర్లకు అసంక్రమిత వ్యాధులపై అవగాహన కల్పించారు. ప్రజలకు అసంక్రమిత వ్యాధులపై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్లు అజిత్‌రెడ్డి, హరీశ్‌కుమార్, సిబ్బంది విజయభాస్కర్, మురళి, నర్సింగ్, రాజేందర్, మౌనిక, ప్రసాద్, హేమలత, కృపాకర్, హిమశ్రీ, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

# భావోద్వేగాలను రెచ్చగొడుతున్న జీవన్ రెడ్డి

- ఇదే చివరి ఎన్నికలంటూ ప్రతి ఎన్నికల్లో పోటీ చేస్తాడు
- ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్రం వెనుకంజ
- నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్



మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, పక్కన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ రమణ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు, జడ్పీ చైర్‌పర్సన్ వసంత, తదితరులు

జగిత్యాల, మే 9: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి భావోద్వేగాలను రెచ్చగొడుతూ ఓట్లు అభ్యర్థించడం సరికాదని నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం ఆయన ఎమ్మెల్సీ ఎల్ రమణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతతో కలిసి విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రం ధాన్యం కొనుగోళ్లలో వెనుకంజలో ఉందన్నారు. అకాల వర్షానికి ధాన్యం తడిసి రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని, తడిసిన వడ్లు వెంటనే కొనాలని డిమాండ్ చేశారు. జిల్లాలో లారీలు అందుబాటులో లేవని బస్తాకు రూ. 3 చొప్పున అదనంగా వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. తూకం వేసిన ధాన్యం మిల్లులో దించకపోవడంతో బరువు తగ్గి రైతులు నష్టపోతున్నారని తెలిపారు. రైతులకు అన్యాయం జరుగుతుంటే జీవన్‌రెడ్డి ఏమి మాట్లాడడం లేదన్నారు. జీవన్‌రెడ్డి రైస్ మిల్లర్లతో కుమ్మక్కు అయ్యారా అని ప్రశ్నించారు.? కాపు సామాజిక వర్గంతో నిర్వహించిన సమావేశంలో జీవన్‌రెడ్డి కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతం అవడం విడ్డూరంగా ఉందని, ఇదే చివరి ఎన్నిక అని ప్రజలను మభ్యపెడుతున్నారని, కానీ ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బొమ్మ వెంకన్న, కొమిరెడ్డి రాములు వంటి బీసీ నాయకులను ఇబ్బంది పెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ ఎన్నికల్లో జీవన్ రెడ్డికి ప్రజలు కర్రు కాల్చి వాత పెడుతారన్నారు. ఎమ్మెల్సీ ఎల్ రమణ మాట్లాడుతూ, ప్రధాని మోదీ వేములవాడలో రాజరాజేశ్వర స్వామిని దర్శించుకొని ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని, ఆలయ అభివృద్ధి, ప్రజల సంక్షేమంపై ఒక్క మాట కూడా మాట్లాడలేదన్నారు. కులం, మతం పేరుతో రాజకీయాలు చేస్తున్న బీజేపీపై ప్రజలకు విశ్వాసం తగ్గిందని, కేంద్రంలో హంగ్ వస్తుందని, బీఆర్ఎస్ ముఖ్య భూమిక పోషిస్తుందని కేసీఆర్ చెప్పారన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. సమావేశంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్‌రావు, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు గట్టు సతీశ్, తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల రూరల్: ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత



సారంగాపూర్: లచ్చక్కపేటలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

# జోరుగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

జగిత్యాల రూరల్/సారంగాపూర్/కోరుట్ల, మే 9: జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి, హన్మాజీపేట, చర్లపల్లి గ్రామాల్లో గురువారం నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్ స్థానిక నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. మోతెలో బీఆర్ఎస్ మండల నాయకులు ఉపాధి హామీ కూలీలను కలిసి బీఆర్ఎస్‌కే ఓటు వేయాలని కోరారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ సంగెం మహేశ్, మాజీ సర్పంచులు చంద రజితశేఖర్, దామోదర్, తిరుపతి, నాయకులు బాల ముకుందం, ఆనందరావు, కత్తి నర్సయ్య, కోల గంగారాం, నరేశ్, మహిపాల్, రాములు, రవిగౌడ్, నర్సయ్య, మహేశ్, చంద్రయ్య, అశోక్, రాజేశ్వర్ రెడ్డి, శంకర్, గంగాధర్, గంగమల్లయ్య, చంద్రమౌళి, ముత్తు, వరుణ్, తిరుపతి పాల్గొన్నారు. అంబారిపేట, హస్నాబాద్, తాటిపల్లి, చల్‌గల్, మోరపల్లి, పొరండ్ల, బాలెపల్లి, తిప్పన్నపేట, తిమ్మాపూర్, జాబితాపూర్ గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి జిల్లా సభ్యులు దుమాల రాజ్‌కుమార్, నాయకులు బోనగిరి నారాయణ, దుబ్బ శ్రీనివాస్, ఎనగందుల మోహన్, నక్క లక్ష్మణ్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు. బీర్‌పూర్ మండలం కమ్మునూర్, రేకులపల్లి, పెంబట్ల, నాగునూర్, లచ్చక్కపేట, సారంగాపూర్, రేచపల్లి, తదితర గ్రామాల్లో కేడీసీసీబీ జిల్లా డైరెక్టర్, మాజీ ఎంపీపీ ముప్పాల రాంచందర్ రావు, జడ్పీటీసీ మేడిపెల్లి మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొల్ముల రమణ, వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్, నాయకులు నారపాక రమేశ్, గుర్రాల రాజేందర్ రెడ్డి, శీలం రమేశ్, గాజర్ల రాంచంద్రం గౌడ్, మధుకుమార్, నల్ల మైపాల్ రెడ్డి, శ్రీనివాస్ రావు, ఆడెపు రవి, ఎలగందుల అనిల్, తేలు రాజు, గంగారెడ్డి, రమణరావు, తిరుపతి పాల్గొన్నారు. బీర్‌పూర్ మండలం బీర్‌పూర్, నర్సింహులపల్లి, ఇందిరానగర్ గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ జిల్లా సభ్యులు దుమాల రాజ్‌కుమార్, ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమేశ్, నాయకులు గంగాధర్, మోహన్, లక్ష్మణ్, ప్రభాకర్, సుదర్శన్, రమేశ్ పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు వాజిద్, ఆనంద్, నగేశ్, మహేశ్, అస్లాం, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



కోరుట్ల: పట్టణంలోని 23వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



సారంగాపూర్: రేకులపల్లిలో..

## కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

పెగడపల్లి, మే 9: ఉపాధి హామీ పని స్థలాల్లో కూలీలకు సౌకర్యాలు కల్పించాలని ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. బతికపల్లి కొచ్చెరువులో చేపడుతున్న పూడికతీత పనులను గురువారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో కార్యదర్శి నిఖిల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌చార్జి ఎంఈవోగా జమునాదేవి

వెల్గటూర్, మే 9: వెల్గటూర్, ఎండపల్లి మండలాల ఇన్‌చార్జి ఎంఈవోగా జమునాదేవి గురువారం వెల్గటూర్ ఎమ్మార్సీలో బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

## వాహనాల తనిఖీ

సారంగాపూర్, మే 9: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదుట గురువారం సాయంత్రం పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. మహారాష్ట్రకు చెందిన వామన్‌లాల్ సింగ్ చౌహాన్ అనే వ్యాపారి రూ. 55 వేలు తీసుకెళ్తుండగా పట్టుకున్నారు. ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో సీజ్ చేసినట్లు ఎస్ఐ దత్తాద్రి తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

I, Radhika Chandrayya Gundla, W/o Satheesh Ganagoni, R/o. 3-13, Singaram, Koratlapet, Rajanna siricilla, Telangana-505305, have changed my name to Sanjana Ganagoni, vide affidavit date. 21.03.2024, for all purposes in future.
NTK-311458

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన -తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా'' తేది: **20-మే-2024న మ. 12.30గం. నుండి మ. 3.30 గం.** మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.
**రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:**

| క్ర.సం. | బ్రాంచ్ పేరు | రుణ A/c నం. | వినియోగదారు పేరు | బకాయి మొత్తం | డిమాండ్ నోటీస్ తేది | స్థూల బరువు | నికర బరువు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | సిరిసిల్ల KRN TG | xxxxxxxxxxx8967 | శివరాత్రి మధు | 50825 | 16-జనవరి-24 | 9.5 | 9.01 |
| 2 | సిరిసిల్ల KRN TG | xxxxxxxxxxx0201 | చింపిరి భాగ్యలక్ష్మీ | 131910 | 28-ఫిబ్రవరి-24 | 35.23 | 30.65 |
| 3 | సిరిసిల్ల KRN TG | xxxxxxxxxxxxx0786 | నక్క నాగరాజు | 49319 | 15-మార్చి-24 | 13.51 | 11.76 |
| 4 | జగిత్యాల | xxxxxxxxxxxx3910 | పల్లె ప్రేమ్ కుమార్ | 39803 | 28-ఫిబ్రవరి-24 | 9.6 | 9.5 |
| 5 | జగిత్యాల | xxxxxxxxxxxx3096 | పోచంపెల్లి శ్రీధర్ | 62251 | 15-మార్చి-24 | 15.3 | 15.3 |
| 6 | జగిత్యాల | xxxxxxxxxxxx3358 | శివరాత్రి రాంచంద్రం | 153560 | 28-ఫిబ్రవరి-24 | 36.6 | 36.6 |
| 7 | పెద్దపల్లి | xxxxxxxxxxx2063 | పల్లెర్ల సంతోష్ కుమార్ | 86479 | 15-మార్చి-24 | 23.65 | 22.04 |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అథారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో **మ. 12.30 గం. నుండి మ.3.30 గం.** మధ్య(సమయం) నిర్వహించబడును. సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను. **అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**

# ఆలోచించండి.. ఆగం కావద్దు..

- కారు గుర్తుకు ఓటేసి బాజిరెడ్డిని గెలిపించండి
- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల



మెట్‌పల్లి రూరల్: ఆత్మకూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

మెట్‌పల్లి రూరల్, మే 9: నాయకులు చెప్పే మాయమాటలు నమ్మి ప్రజలు ఆగం కావద్దని.. ఆలోచించి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సూచించారు. మెట్‌పల్లి మండలం ఆత్మకూర్, జగ్గసాగర్, వెల్లుల్ల గ్రామాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షో నిర్వహించారు. ఆయా చోట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల మాట్లాడారు. కారు గుర్తుకు ఓటేసి నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీకి ప్రజా సంక్షేమం, అభివృద్ధిపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని చెప్పారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ మారు సాయిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నల్ల తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ తుమ్మల పుష్ప, మాజీ సర్పంచ్ చౌటపల్లి లావణ్య, నాయకులు పుల్ల జగన్‌గౌడ్, ముదాం నర్సింలు, పిడుగు శ్రీనివాస్, పాక నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

*కోరుట్ల మండలంలో..*

కోరుట్ల రూరల్, మే 9: నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల కోరారు. మండలంలోని మాదాపూర్, వెంకటాపూర్, గుమ్లాపూర్ గ్రామాల్లో ఆయన ఉపాధి హామీ కూలీలను కలిసి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలన చూసి ప్రజలు విసిగిపోతున్నారన్నారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దరిశెట్టి రాజేశ్, ఎంపీపీ తోట నారాయణ, సహకార సంఘం అధ్యక్షుడు గడ్డం ఆదిరెడ్డి, బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు నత్తి రాజ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు, కూలీలు పాల్గొన్నారు.



మెట్‌పల్లి రూరల్: ఆత్మకూర్‌లో హాజరైన ప్రజలు

# బాజిరెడ్డిని గెలిపించాలి

- మరోసారి మోసపోతే గోస పడుతం
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు



మెట్‌పల్లి రూరల్: కొండ్రికర్లలో బీఆర్ఎస్ నాయకులతో మాట్లాడుతున్న విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి రూరల్, మే 9: ఆచరణకు సాధ్యం కాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను, దేవుడి పేరు చెప్పి ఓట్లు దండుకోవాలని చూస్తున్న బీజేపీని మరోసారి నమ్మితే ప్రజలకు గోస తప్పదని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పేర్కొన్నారు. మెట్‌పల్లి మండలం చౌలమద్ది, పెద్దాపూర్ గ్రామాల్లో గురువారం ఆయన ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ప్రచారం చేశారు. అలాగే, కోనరావుపేట, కొండ్రికర్ల, రామలచ్చక్కపేట, ఆరపేట గ్రామాల్లో పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ, బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమమే ఎజెండాగా పార్టీ కార్యకర్తలు, నాయకులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కారు గుర్తుకు ఓటేసి నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో ఎంపీపీ మారు సాయిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నల్ల తిరుపతిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం రాజిరెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు అనిరెడ్డి మారుతి, నాయకులు గడ్డం రాంరెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

*కేసీఆర్ హయాంలోనే సంక్షేమ ఫలాలు*

ఇబ్రహీంపట్నం, మే 9: కేసీఆర్ హయాంలోనే ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాయని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. అమ్మక్కపేటలో నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి మాట్లాడారు. కారు గుర్తుకు ఓటేసి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎలాల దశరథ్‌రెడ్డి, నాయకులు అల్లూరి రఘుపతిరెడ్డి, నేమూరి సత్యనారాయణ, చిన్నారెడ్డి, చేగొండ శ్రీనివాస్, రవికాంత్‌రెడ్డి, రాజేందర్, శేఖర్‌రెడ్డి, నేమూరి నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

*బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలి*

కోరుట్ల, మే 9: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు ఓటు వేసి గెలిపించాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు కోరారు. పట్టణంలో గురువారం ఆయన రజక సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రజకుల అభివృద్ధి, సంక్షేమానికి కేసీఆర్ అనేక పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేశారన్నారు. ప్రజల కష్టసుఖాలు తెలిసిన బాజిరెడ్డి గోవర్ధన్‌ను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అనిల్, నాయకులు మధు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం

కొడిమ్యాల, మే 9: మండల కేంద్రంతో పాటు రామకిష్టాపూర్, పూడూర్ గ్రామాల్లో గురువారం కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు మద్దతుగా పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశంగౌడ్, నాయకులు బండపల్లి అంజన్‌కుమార్, కొత్తూరి స్వామి, పర్లపల్లి ప్రభుదాస్, తిరుపతి, ఆదయ్య, రమేశ్, లింగాగౌడ్ తదితరులున్నారు.

## మాదిగలకు అన్యాయం చేసిన కాంగ్రెస్

మల్లాపూర్, మే 9: కాంగ్రెస్ పార్టీ మాదిగలకు తీవ్ర అన్యాయం చేసిందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుమాల గంగారం పేర్కొన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో మాదిగలకు ఒక్క స్థానం కూడా కేటాయించని కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి రుద్ర శ్రీనివాస్, మండలాధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సోమ అశ్విన్, పుప్పాల మహేశ్, ఎర్ర లక్ష్మి, రాజు, మాట్ల బుచ్చయ్య, కోరుట్ల రాములు, శ్రీనివాస్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం

మేడిపల్లి, మే 9: దమ్మన్నపేట గ్రామానికి చెందిన నిమ్మ రాజశేఖర్ ఇటీవల మృతి చెందాడు. గ్రామానికి చెందిన సౌదీ మిత్రులు శేరు నాగేశ్, నిమ్మ రాజేందర్, తేలు నరేశ్, జన్గుల మహేశ్, జిన్నా బాయ్ రూ. రెండు లక్షల 14 వేలు జమ చేసి పంపించారు. రూ. 14 వేలు రాజశేఖర్ భార్య మాధవికి గురువారం అందజేశారు. మిగితా రూ. 2 లక్షలు రాజశేఖర్ ఇద్దరు కూతుళ్ల పేరిట రూ. లక్ష చొప్పున ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి పత్రాలు అందజేశారు. ఇక్కడ ఎన్ఆర్ఐలు శేరు కృష్ణ, కాచర్ల అంజయ్య, బుగ్గారపు మహేశ్, గ్రామస్తుడు తోట రాజారాం తదితరులున్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

కథలాపూర్, మే 9: మండలంలోని పోలింగ్ కేంద్రాలను మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు గురువారం పరిశీలించారు. పోలింగ్ రోజు పోలీస్ బందోబస్తు ఏర్పాటు విషయంపై అధికారులతో చర్చించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.

# కొప్పులను భారీ మెజార్టీతో గెలిపించాలి



పెగడపల్లి: బతికపల్లిలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న కొప్పుల ఈశ్వర్ కూతురు నందిని

పెగడపల్లి/వెల్గటూర్, మే 9: పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కూతురు నందిని కోరారు. పెగడపల్లి మండలం బతికపల్లి, సుద్దపల్లిలో గురువారం ఆమె బీఆర్ఎస్ మండల నాయకులతో కలిసి ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎండపల్లి మండలం కొత్తపేటలో బీఆర్ఎస్ నాయకులు మెతుకు స్వామి, అరికిల్ల మహేందర్, వెంకటేశ్ యాదవ్, శంకరయ్య, చింతల తిరుపతి, దొంత రాజయ్య, మహేందర్, సత్తయ్య, కుమార్, శ్రీనివాస్, నాంపల్లి తదితరులు పాల్గొన్నారు.

# ఈదురుగాలుల వర్షం.. తడిసిన ధాన్యం



కథలాపూర్: కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యం బస్తాలు

కథలాపూర్, మే 9: మండలంలోని కలికోట, అంబారిపేట, ఇప్పపల్లి, పోతారం గ్రామాల్లో గురువారం సాయంత్రం ఈదురుగాలుల వర్షం కురిసింది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలపై కప్పిన టార్పాలిన్ కవర్లు కొట్టుకుపోయాయి. ధాన్యం తడిసినట్లు రైతులు తెలిపారు. అధికారులు చొరవ చూపి ధాన్యం త్వరగా తూకం వేయాలని రైతులు కోరుతున్నారు.

సారంగాపూర్, మే 9: సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని ఆయా గ్రామాల్లో గురువారం సాయంత్రం అరగంటపాటు ఈదురుగాలులు, ఉరుములతో వర్షం కురిసింది. రేచపల్లిలో వడగండ్లు పడ్డాయి. అక్కడక్కడ ఇంటి పైకప్పులు ఎగిరిపోగా, మామిడితోటల్లో కాయలు నేలరాలాయి.

# పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల, మే 9: లోక్‌సభ ఎన్నికల్లో అర్హులంతా ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా కోరారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో గురువారం ఆమె అదనపు కలెక్టర్లు టీఎస్ దివాకర, రాంబాబుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో ఎక్కువ ఓటింగ్ శాతం నమోదైన చోట సంబంధిత అధికారులకు ప్రోత్సాహకం అందజేస్తామని తెలిపారు. అనంతరం 'ఓట్ల పర్వం-ఓటే సర్వం' నినాదంతో ముద్రించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా